పలువురికి ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడు గురజాడ శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 19: సిద్దిపేట పట్టణంలోని పలు కుటుంబాలను ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం పరామర్శించారు. పట్టణంలోని 15వ వార్డు చర్లపల్లికి చెందిన మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గురజాడ శ్రీనివాస్ ఇటీవల ప్రమాదానికి గురికావడంతో ఆయన్ను పరామర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, కాంగ్రెస్ నాయకుడు గూడూరు శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ ఎల్లం సతీమణి శోభ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల సాయిరామ్, మెరుగు మహేశ్, రజనీకాంత్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, పాతూరి శ్రీనివాస్‌రెడ్డి, మోయిజ్, వజీర్, రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ఆపద సమయంలో దవాఖానల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట పట్టణానికి సంబంధించి 148 మందికి రూ. 32 లక్షల 92 వేల సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

మద్దూరు(ధూళిమిట్ట)అక్టోబర్19: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా నివారణ టీకాలు వేయించాలని బైరాన్‌పల్లి పశువైద్యాధికారి డాక్టర్ ఉషా రాణి కోరారు. శనివారం ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 14వ తేదీ వరకు రెండో విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఏ బోయిని రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం స్వాధీనం

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్19: ధూళిమిట్ట మండల కేంద్రంలోని అద్దె ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి-భువనగిరి జిల్లా రాజాపేట మండలం పుట్టతండాకు చెందిన మాలోత్ నగేశ్ కొన్నాళ్లుగా గ్రామంలోని పులి మల్లయ్య ఇంటిని అద్దె తీసుకొని లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నాడు. నిల్వ చేసిన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నాడు. మద్దూరు పోలీసులు ఇంటిలో సోదాలు నిర్వహించి సుమారు 14.61 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించడంతో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని స్థానిక రేషన్ డీలర్‌కు అప్పగించినట్లు తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవి, కానిస్టేబుళ్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అపార్ కార్డుపై అవగాహన

చేర్యాల, అక్టోబర్ 19 : ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంటు రిజిస్ట్రీ(అపార్)తో విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని ఎంఈవో ఆర్.కిష్టయ్య తెలిపారు.మండలంలోని పోతిరెడ్డిపల్లి,పెద్దరాజుపేట ఉన్నత పాఠశాలల్లో శనివారం అపార్‌పై విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డులో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, జండర్, ఫొటో, క్యూఆర్ కోడ్, అకడమిక్ సమాచారం, విద్యార్థికి సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుందన్నారు.12 అంకెలతో కూడిన వివరాలు డిజిటల్‌కార్డులో ఉంటాయన్నారు.ఒకే దేశం, ఒకే వ్యక్తి, ఒకే కార్డు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్19: దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. శనివారం తెల్లవారుజామున మద్దూరులో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రొబేషనరీ ఎస్సై అరుణకుమార్, కానిస్టేబుల్ క్రాంతి, సురేశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

దుబ్బాక,అక్టోబర్19: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ సూచించారు. శనివారం దుబ్బాక మండలంలోని ఆకారం, రామక్కపేట, లచ్చపేట, మల్లాయిపల్లిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు దుబ్బాక పీఏసీఎస్ డైరెక్టర్‌తో కలిసి ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్19: మద్దూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సలాఖపూర్‌లో సీపీఎం గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే కొనుగోలు కేంద్రాల్లో నేటికీ కొనుగోళ్లు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గ్రామాల్లో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. అంతకుముందు గ్రామంలో సీపీఎం జెండాను ఆలేటి యాదగిరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్, నాయకులు ఎండీ షఫీ, మల్లయ్య, చంద్రయ్య, శంకర్, మహిపాల్, బీరయ్య,కనకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

హుస్నాబాద్, అక్టోబర్ 19: మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో కష్టపడి చదివిన వారు ఉన్నత స్థానాల్లో స్థిరపడుతారని ఏసీపీ సతీశ్ వాసాల అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని టీజీఎస్ మోడల్ స్కూల్‌లో మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా చదువులో రాణించాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉండాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ విశ్వనాథం, షీటీమ్ సభ్యులు సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణానికి రూ.77.20 కోట్లు మంజూరు

హుస్నాబాద్, అక్టోబర్ 19: హుస్నాబాద్ నుంచి తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.77.20కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవో కాపీని శనివారం పత్రికలకు విడుదల చేశారు. కొత్తపల్లి నుంచి హుస్నాబాద్‌కు మొత్తం 21కి.మీటర్ల రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామని, ఇందులో 11కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.77. 20 లక్షలను మొదటి విడతగా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మిగతా 10కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం త్వరలోనే నిధులు మంజూరవుతాయని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న కొత్తపల్లి-హుస్నాబాద్ రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపల్లి-హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్ నుంచి కరీంనగర్ ప్రాంతాలకు ప్రయాణం సులువుఅవుతుందని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట వరకు హైవే నిర్మాణం పూర్తవుతున్నందున అటు కరీంనగర్, ఇటు వరంగల్ ప్రాంతాలకు మెరుగైన ప్రయాణసౌకర్యం ఏర్పడుతుందని, హుస్నాబాద్ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఆయిల్‌పామ్ సాగులో అగ్రస్థానంలో నిలపాలి

- కలెక్టర్ మనుచౌదరి
- నర్మెటలో ఆయిల్‌పామ్‌పై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

నంగునూరు, అక్టోబర్ 19 : ఆయిల్‌పామ్ సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలుపాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శనివారం నంగునూరు మండలం నర్మెటలో నిర్మాణంలో ఉన్న ఆయిల్‌పామ్ కర్మాగారం ఆవరణలో జిల్లా ఉద్యానవనశాఖ, జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన సిద్దిపేట నియోజకవర్గ స్థాయి ఆయిల్‌పామ్ రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ఆయా యూనివర్సిటీల శాస్త్రవేత్తలు సుబ్బారావు, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఆయిల్‌పామ్ సాగు మొదటి దశ నుంచి ఎరువుల వాడకం, చీడపీడల నివారణ, నీటి శాతం, దున్నే విధానం వంటి ఇతరత్రా విషయాలపై రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు వారి అనుభవాలు, సమస్యలను అధికారులు, శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరారు. అడవి పందుల బెడద చాలా ఉన్నదని, దాని నివారణ చర్యలు చేపట్టాలని, ఈజీఎస్‌లో మెయింటెనెన్స్ అమౌంట్, సబ్సిడీ అమౌంట్ కొంతకాలంగా జమకావట్లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ.300 కోట్లతో ఆయిల్‌పామ్ కర్మాగారం ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రంగనాయకసాగర్ నీటిని నిల్వ చేసుకోవడానికి ఒక పాండ్ నిర్మించామన్నారు. రైతులు తెలిపిన విధంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను నివృత్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా చూస్తామన్నారు. జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతే ముఖ్యం

వర్గల్,అక్టోబర్19:గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేదవిద్యార్థుల అభ్యున్నతే తమ చారిటబుల్ ట్రస్టులక్ష్యమని తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ లక్ష్మణ్ తెలిపారు. శనివారం వర్గల్ మండలం చౌదర్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఎల్ఈడీ స్క్రీన్ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టుకోశాధికారి టి.దుర్గాప్రసాద్, మధు, హెచ్ఎం.జయపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి: డీఈవో

చిన్నకోడూరు జట్టుకు బహుమతి అందజేస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, అక్టోబర్ 19: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట మల్టీపర్పస్ హైస్కూల్‌లో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ జిల్లా స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత సాధన చేసి విజయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సౌందర్య, వ్యాయామ ఉపాధ్యాయులు తోట సతీశ్, ఏర్వ అశోక్, రామేశ్వర్‌రెడ్డి, భిక్షపతి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లకుంట చెరువు పరిశీలన

ఐనాపూర్‌లో తాళ్లకుంట చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ శ్యామ్

కొమురవెల్లి, అక్టోబర్ 19 : మండలంలోని ఐనాపూర్‌లో తాళ్లకుంట చెరువును శనివారం ఇరిగేషన్ డీఈ శ్యామ్, ఏఈ శశిధర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఇటీవల తాళ్లకుంట కబ్జాకు గురైందని మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం ఇరిగేషన్ డీఈ శ్యామ్, ఏఈతో కలిసి తాళ్లకుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం లెటర్ ఇచ్చామని, చెరువు శిఖం భూమి, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూమి మొత్తానికి హద్దులు ఏర్పాటు చేసి చెరువు కబ్జా కాకుండా పూర్తి బాధ్యత తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

చిన్నకోడూర్, అక్టోబర్19: మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారమవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు ప్రియాంక మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. అనంతరం కృష్ణార్జునరావ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాట్లకు లోను కాకుండా ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటకృష్ణ, దవాఖాన సిబ్బంది లక్ష్మీరెడ్డి, శాంతి కుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

చరణ్‌కు అభినందనలు

చేర్యాల, అక్టోబర్ 19 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న పట్టణానికి చెందిన చరణ్ ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎన్.జ్యోతి తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన అండర్-19 సిద్దిపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో చరణ్ చేర్యాల జూనియర్ కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపించి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు.ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన చరణ్‌ను శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

కొమురవెల్లి, అక్టోబర్ 19 : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేశ్ అన్నారు. మండలంలోని రాంగసార్‌కు చెందిన గంగుల బాలయ్య అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా బాధితుడికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు నీరటి నర్సింహులు, పాకనాటి బాలు, దాసరి శేఖర్, చింతల నాగమల్లు, దాసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కుకునూరుపల్లి మండలంలో

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 19 : కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి, రామునిపల్లికి చెందిన పలువురు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శనివారం ఎస్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోలా సద్గుణారవీందర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోలా శ్రీనివాస్, కోలా రవీందర్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వెలుగుల్లో దహన సంస్కారాలు

లచ్చపేట వైకుంఠధామంలో సెల్‌లైట్లతో దహన సంస్కారాలు నిర్వహిస్తున్న దృశ్యం

దుబ్బాక,అక్టోబర్19: కాంగ్రెస్ ప్రభుత్వంలో చివరి మజిలీకి సైతం కష్టాలు తప్పడం లేదు. చనిపోయిన వ్యక్తి అంత్యక్రియలు నిర్వహించేందుకు వైకుంఠధామంలో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో బడుగు లక్ష్మీనర్సయ్య మృతి చెందాడు. శనివారం అంత్యక్రియలు నిర్వహించడం ఆలస్యమైంది. రాత్రి అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతదేహాన్ని వైకుంఠధామానికి తీసుకువెళ్లగా అందులో విద్యుత్ దీపాలు లేక చీకటి నెలకొన్నది. దీంతో చేసేదేమి లేక అంత్యక్రియలకు వచ్చిన బంధువులు, గ్రామస్తుల సెల్‌ఫోన్ లైట్లు ఆన్ చేసి దహన సంస్కారాలు నిర్వహించారు.

ఆర్థిక సాయం అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 19 : కొండపాకకు చెందిన ఆకుల భాగ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ పరామర్శించి రూ.1.0వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పరామర్శించడంతో పాటు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

స్లాటర్ హౌస్‌లో వధించాలి

సిద్దిపేట, అక్టోబర్ 19: సిద్దిపేట పట్టణంలోని మాంసం వ్యాపారులు స్లాటర్ హౌస్‌లో వధించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. శనివారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. పట్టణ వాసులకు నాణ్యమైన మాంసాన్ని అందించాలనే ఉద్దేశంతో స్లాటర్ హౌస్ నిర్మించామన్నారు. కార్యక్రమంలో సైలెంట్ ఇన్‌స్పెక్టర్ వనిత పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

మిరుదొడ్డి, అక్టోబర్ 19 :అల్వాలలో శనివారం అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ మాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

హాస్టల్ నూతన భవన నిర్మాణం చేపట్టాలి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 19 : కొండపాక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం నూతన భవన నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అంబటి బాలచందర్‌గౌడ్ డిమాండ్ చేశాడు. శనివారం కొండపాక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను ఆయన పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వేలాది మందిని అక్కున చేర్చుకున్న హాస్టల్ నేడు శిథిలావస్థలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి నూతన హాస్టల్ భవనం నిర్మించాలన్నారు. కుమార్, హరీశ్‌కుమార్‌గౌడ్, యాదగిరి, పీవీ. మహేందర్‌చారి, రమేశ్, రాజు, అంజి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో ఉత్తమ సేవలు

చేర్యాల, అక్టోబర్ 19 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఉత్తమ బోధనతో పాటు గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తున్నట్లు ఐసీడీఎస్ చేర్యాల ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి తెలిపారు. మాజీ విద్యుత్‌శాఖ మంత్రి, చేర్యాల మాజీ ఎమ్మెల్యే నిమ్మ రాజిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన మూడో కుమారుడు, కోడలు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి అనిత దంపతులు పట్టణంలోని అంగడిబజార్ అంగన్‌వాడీ కేంద్రం(11)లో చిన్నారులకు రూ.10వేల విలువైన ప్రీస్కూల్ మెటీరియల్‌ను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ చిన్నారులకు బిల్డింగ్ బ్లాక్స్, టేబుల్స్, పలకలు, పప్పు కుక్కర్, నీటి వసతి కోసం ట్యాప్‌తో ఉన్న క్యాన్స్, చిన్న కుర్చీలు, వంటసామగ్రి, చెప్పుల స్టాండ్ తదితర వాటిని అందజేయడం వల్ల చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.విరాళంగా వస్తువులు అందజేసిన నిమ్మ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సూపర్‌వైజర్ నాగమణి, మాజీ ఎంపీటీసీ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు నాగేశ్వర్, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి, ఆయా రాజమణి పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 19 : విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కుకునూరుపల్లి మండల విద్యాధికారి బి.సత్తయ్య అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో టెన్త్ ప్రధానమైనదని, ఇష్టంతో ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులు 10 జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

హుస్నాబాద్, అక్టోబర్ 19: హుస్నాబాద్ ప్రాంతంలో పత్తి పంట సాగు అధికంగా ఉంటుందని, రైతులకు పత్తిపంట చేతికందుతున్నందున ప్రభుత్వం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. జిల్లా అధ్యక్షుడు ఓంప్రకాశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఆర్డీవో రామ్మూర్తికి వినతి

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. రైతులకు సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో రామ్మూర్తికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరంపల్లి పరశురామ్, బొజ్జ హరీశ్, పాకాల శ్యామ్ సుందర్, జేరిపోతుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

బైరాన్‌పల్లిలో తల్లికి తలకొరివి పెడుతున్న కూతురు స్వాతి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్19: కొడుకులు లేని ఆ తల్లికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన శనివారం ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బర్మ సూరమ్మ(65) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందింది.మృతురాలి భర్త లక్ష్మయ్య 12 ఏండ్ల క్రితమే మృతి చెందాడు. మృతురాలికి ఐదుగురు కూతుళ్లు ఉండగా కొడుకులు లేని కారణంగా కూతుళ్లే అన్నీ తామై తల్లి అంత్యక్రియలు నిర్వహించారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

దౌల్తాబాద్‌లో తనిఖీ చేస్తున్న వ్యవసాయ ఏడీఏ మల్లయ్య

రాయపోల్,అక్టోబర్ 19 : నాసిరకం విత్తనాలు,పురుగుల మందులు, ఎరువులు రైతులకు విక్రయిస్తే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని దుబ్బాక వ్యవసాయశాఖ ఏడీఏ మల్లయ్య హెచ్చరించారు.శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆయన తనిఖీ చేశారు. షాపుల్లో రికార్డులను పరిశీలించారు.రైతులు కొనుగోలు చేస్తున్న ప్రతి దానికి రసీదు ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

వర్షానికి తడిసిన ధాన్యం

వల్లంపట్లలో తడిసిన ధాన్యాన్ని వేరుచేస్తున్న బాలుడు

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్19: మద్దూ రు, ధూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం సుమారు గంటసేపు వాన దంచికొట్టింది. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ధాన్యం తడిసిపోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు పత్తి, వరి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో వర్షాలు పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నర్సాయపల్లిలో వర్షానికి తడిసి ధాన్యం

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

చేర్యాల, అక్టోబర్ 19 : ఆకునూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్యను శనివారం కలెక్టర్ మనుచౌదరి సస్పెన్షన్ చేశా రు.గ్రామంలో అనుమతి లేకుండా భవన నిర్మాణాలు, పం చాయతీరాజ్ నిబంధనలు పాటించకపోవడం, సెట్ బ్యాక్ లేకుండా భవనాలు నిర్మించినా పట్టించుకోకపోవడం, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం తదితర ఆరోపణలు కార్యదర్శి పై రావడంతో డీఎల్‌పీవో గ్రామాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు.దీంతో కలెక్టర్ కార్యదర్శి బాలయ్యను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

నేడు ఎమ్మెల్యే పల్లా పర్యటన

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, అక్టోబర్ 19 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు,ధూళిమిట్ట మండలాల్లో పర్యటించనున్నారు.చేర్యాల మండలంలోని ముస్త్యాల, కొమురవెల్లి మండలంలోని మర్రిముచ్చాల, మద్దూరు మండల కేంద్రంలో, ధూళిమిట్ట మండలం కూటిగల్‌లో ఐకేపీ,పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. చేర్యాలలోని కనకదుర్గామాత ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

ఉపాధ్యాయ సదస్సును జయప్రదం చేయాలి

చేర్యాల, అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు నూతన ఉపాధ్యాయులు హాజరుకావాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్‌కుమార్ కోరారు.శనివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయులుగా నియామకమైన వారికి విద్యా,సర్వీస్ అంశాలపై అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక వలీ అహ్మద్, టి.యాదగిరి హాజరుకానున్నట్లు తెలిపారు. నాయకులు యాదగిరి, కనకయ్య, రాజు, రంగు రాజమల్లు, కాటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ పోరాటాన్ని నీరుగార్చే కుట్ర

చేర్యాల, అక్టోబర్ 19 : చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ఉద్యమాన్ని నీరుగార్చేందుకు అధికార కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని, ఇందులో భాగంగా అధికార పార్టీకి చెందిన రామగల్ల పరమేశ్వర్‌ను జేఏసీ చైర్మన్‌గా నియమించుకున్నారని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో, నాయకుడు బండకింది అరుణ్‌కుమార్ ఆరోపించారు.పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఎర్రబోసు అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం నాయకులు మాట్లాడారు. సమావేశంలో నాయకులు కాశెట్టి అంజనేయులు, భాస్కర్, బియ్య సిద్ధులు, రాళ్లబండి చందు పాల్గొన్నారు.

నేడు అంతరంగం జీవన చిత్రణ ఆవిష్కరణ సభ

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 19: స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వతేదీన అంతరంగం జీవన చిత్రణ ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ తెలిపారు. కవి, రచయిత అన్నవరం దేవేందర్‌రాసిన అంతరంగం పుస్తక ఆవిష్కరణ సభ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : KUSHAIGUDA
M.V.OP.No. 204 OF 2022

Between:
K.Kistaiah and others ...Petitioners
AND
Pratap Reddy Kondam S/o Raji reddy and others ...Respondents
To
P.Mallesham, S/o. Chandraiah, Aged 50 years, Occ: Driver, R/o. Kondapaka, Siddipet District.

Please take notice that the petitioner filed the above case for Compensation against you and others. You are the driver of the crime vehicle. The above matter is posted on **25-10-2024** for your appearance, either in person or through your Advocate at **10.30 A.M.** If you failed to appear before the above said court on the time and date mentioned above, the matter will be heard and decided Exparte.

(By order of the Court)
Sd/- S. VIJAY KUMAR, Advocate
Flat No. 10, Shanti Commercial Complex, 4th Floor,
H.No. 19-65/3/4/10,
Brundawan Colony,
Dr. A.S.Rao Nagar, Hyderabad.

APGVB **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
హెడ్ ఆఫీస్: వరంగల్, రీజినల్ ఆఫీస్ : సిద్దిపేట
బ్రాంచి: నంగునూర్ (8196), సిద్దిపేట

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నంగునూర్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: **శ్రీమతి నెల్లుట్ల లలిత, భర్త జనార్ధన్, సహ-రుణగ్రహీత: శ్రీ నెల్లుట్ల జనార్ధన్, తండ్రి మల్లేశం,** ఇరువురి నివాసం: H.No.8-38, గాంధీ స్టాట్యూ, నంగునూర్ గ్రామం & మండలం-502280, సెల్ నం. 9948719015, 9441101304, **TL-GPAB లోన్ A/c.No. 73137013478** వారికి **31.07.2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **TL-GPAB లోన్ A/c.No. 73137013478** క్రింద **31-07-2024 నాటికి రూ. 2,32,448/- (రెండు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఛార్జీలను మరియు వ్యయాలను తిరిగి చెల్లించవల్సిందిగా కోరుతున్నారు. మీరు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలగు వాటితో సహా పై సదరు మొత్తంపై కాంట్రాక్చువల్ రేట్ వంతున 31-07-2024 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది.

సదరు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత రుణగ్రహీత/హామీదారులు మిగిలిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **14-10-2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **31.07.2024 నాటికి 2,32,448/- (రెండు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ॥ వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నంగునూర్ శాఖ** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

గిఫ్ట్ డీడ్ నం. 5169/2011, తేది: 26-07-2011, SRO సిద్దిపేట ప్రకారం **శ్రీమతి నెల్లుట్ల లలిత, భర్త జనార్ధన్** పేరునగల సిద్దిపేట జిల్లా, నంగునూర్ గ్రామం & మండలం వద్దగల 580 చ.అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియాతో 100.00 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 994, ఇంటి నం. 8-38లో గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: 30 అడుగుల రోడ్, దక్షిణం: మల్యాల రవీందర్ ఇల్లు, తూర్పు: లేన్-1'6'', పడమర: ఎండి. అబ్దుల్ అలీమ్ ఖాళీ స్థలం.

తేది: 14-10-2024, ప్రదేశం: సిద్దిపేట. **సం/- అధీకృత అధికారి, APGVB, సిద్దిపేట.**